శ్రీ వేంకటాచల రమణ శతకము

SL No 492

13453

34

శ్రీరస్తు.

శ్రీ వేంకటాచల రమణ శతకము.

ఇది

పువ్వల శ్రీరాములు నాయుఁడుగారిచే

రచింపఁబడి

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే

ముద్రింపఁబడి

కాట్రగడ్డ రాధాకృష్ణయ్యనాయుఁడుగారిచేఁ

ప్రకటింపఁబడియె.

బందరు.

1919.

పీఠిక.

ఆర్యులారా! మదరాసు ప్రసిడెన్సీ కృష్ణా డిస్ట్రిక్టు మచిలీపట్నము దేశాయిపేట కాపురస్థులు స్వర్గీయ పుప్పాల శ్రీరాములు నాయుఁడు గారను పరమభక్తుండీ శ్రీవేంకటాచల రమణ శతకమును రచించి పెట్టెలోనుంచి వారు పరలోక ప్రాప్తినొందిరి. వారి నిర్యాణసమయమునఁ దమ మొదలి కుమారుఁడనయిన నన్ను బిలిచి తనకున్న యెస్టేటు నంతయు నాకు వియలుద్వారా దఖలుపర్చి నన్నుఁ బుత్రభావముతో నాదరించి తానొనర్చిన కృతి ప్రకటింపఁ జేయవలసినదిగా నాతో ననేక విధములఁ జెప్పి వారు మృతినొందిరి. నేనును నాశక్తికొలఁది రికార్డునంతయును వెదకఁగాఁ గొన్ని పద్యములుమాత్రమే కనుపించినందునఁ గృతి పూర్తిచేయుటకు నవకాశములేక కొన్నాళ్లుపేక్షచేయుటకు గారణము గలిగినది. అనంతరము జాగీరు గ్రామముల యొక్క రికార్డులిప్పుడు పరిశీలింప వలసిన కారణము గలిగినందున రికార్డు నంతయుఁ బూర్తిగా వెదకఁగా శతకము యొక్క చిన్నచిన్న కాగితములు శిథిలములయినవి దొరికినందున వాని నన్నిటిని బ్రోగు చేసి పండితావలోకనము చేయించి సదరు వేంకటపతిభక్తుని యొక్క యనుజ్ఞ ప్రకారము నేను బ్రకటింపఁ జేయించితిని. తప్పు లున్న నొప్పులుగా దిద్దఁ బ్రార్థితులు.

ఇట్లు తమవిధేయుఁడు,

కాట్రగడ్డ రాధాకృష్ణయ్య నాయుఁడు,

జాగీరుదారు మం॥ జంజేరు వగయిరా,

మకాం: బందరు దేశాయిపేట.

హరిః ఓం

శుభమస్తు - అవిఘ్న-

అస్మద్గురుభ్యో నమః

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీ వేంకటాచలరమణ శతకము.

కందములు.

౧ శ్రీవనితా దృగ్జీవం
జీవసుధాకిరణ చరణ ♦ సేవకనుత ల
క్ష్మీవాగ్విభవజయారో
గ్యావహ సంస్మరణ వేంక ♦ టాచల రమణా।

౨ శ్రీయల మేల్మంగార
మ్మాయతవక్షోజ కుంకు ♦ మాంకితచరణా
న్యాయానుసరణ భక్తప
రాయణ సంస్మరణ వేంక ♦ టాచలరమణా॥

3 శ్రీ రాఘవ గురుచరణాం
భోరుహముల కెరగి వ్యాస ♦ ముని దలఁచి భవ
త్తారకనామసుకావ్యం
బారంభించితిని వేంక ♦ టాచలరమణా॥

౪ రసననివసించి శతకం
బు సుధారస మొల్కు శబ్ద ♦ ములవిఘ్నం బే
దెసఁ బొరయనీక సాంగం
బసదృశముగఁ జేయు వేంక ♦ టాచల రమణా॥

౫ పలుకులు మీగుణకథలఁట
పలికించుట వేంకటాద్రి ♦ పతివీవఁట యేఁ
బలికినను దోషమొదవునె
యల కాసంతైన వేంక ♦ టాచల రమణా॥

౬ లంచములీఁజాలను బ
ద్ధాంచిత శతకంబు యుష్మ ♦ దంకిత మిటుగా
వించెద ననుగ్రహింపవె
ప్రాంచన్మణిభూష వేంక ♦ టాచల రమణా॥

౭ శేషాచలేశుఁడను శ్రిత
పోషణదీక్షితుఁడ లోక ♦ పూజ్యుఁడ నిను సం
తోషింపఁజేతు నంటివి
యోషణ్ముఖవినుత వేంక ♦ టాచల రమణా॥

౮ నిజమగు దద్వాక్యము భే
షజమేకాదన్న సత్య ♦ సంధానత నా
భుజమునకుం దోడై కా
ర్యజయంబీ వయ్య వేంక ♦ టాచల రమణా॥

౯ శేషాచలేశుఁడను నిను
బోషించెద భూమిలాభ ♦ మున నంచును సం

తోషింపఁబలికి తదీ పరి
హాసంబా నిజము వేంక ♦ టాచల రమణా॥

౧౦ శ్రీమద్వేంకట నరహరి
భూమీశుని గూడి స్వప్న ♦ మున మద్యోగ
క్షేమంబు లరసితివి యహ
హా మఱతునె మిమ్ము వేంక ♦ టాచల రమణా।

౧౧ నీమాయ నెఱుఁగఁజాలక
వేమా రిటు బ్రోవు మనుచు ♦ వినుతించెదఁగా
కేమిభయం బఖిలాంత
ర్యామివి గలుగంగ వేంక ♦ టాచల రమణా॥

౧౨ ఏవేళ కేది యనుభవ
మే వానికి జేయ నిశ్చ ♦ యింతువొ యది పోఁ
ద్రోవంగ బ్రహ్మకైన ద
యావనధీ వశమె వేంక ♦ టాచల రమణా॥

౧౩ వేదంబులు విధిశివసన
కాది మహాత్ములును జాల ♦ రఁట గణుతింపన్
మాదృశులకుఁ దరమె పర
త్వాది భవన్మహిమ వేంక ♦ టాచల రమణా॥

౧౪ ఎంతపని నన్ను బ్రోచుట
నంతబ్రహ్మాండకోటి ♦ నాయక నీ వె
క్కింత కృపజూడవే జ
న్మాంతరము లడంతు వేంక ♦ టాచల రమణా॥

౧౫ మేరువును దృణము తృణమును
మేరువుగాఁ జేయుదువు సు ♦ మీ మొఱవినుమీ
ప్రారబ్ధ మనుచు నేమిటి
కారోపించెదవు వేంక ♦ టాచల రమణా॥

౧౬ హీనులకు మ్రొక్కఁ జేయకు
మీ నిన్నే నమ్మితిని జ ♦ మీ యలమేల్మం
గానాథ! నాథ! సంచకి
తానాథశరణ్య వేంక ♦ టాచల రమణా॥

౧౭ ఎవ రేమియన్న నెంతటి
యవమాన మొనర్చినఁ ద్వ ♦ దాశ్రితుఁడను నా
యవమాన మానములు నీ
యవిగాఁ గైకొనవె వేంక ♦ టాచల రమణా॥

౧౮ నినునమ్మితి నీచిత్తం
బును నాభాగ్యము మహాప్ర ♦ భూ! యిఁక నేమై
నను మేలె పరిభవము నీ
కనురూపముగాదు వేంక ♦ టాచలరమణా॥

౧౯ నేనెంత పాపకర్ముఁడ
నైనను భక్తిఁ భవత్ప ♦ దాబ్జములు సదా
ధ్యానింపుచుంటి నిఁక నా
కా నరకము గలదె వేంక ♦ టాచలరమణా॥

౨౦ అపరాధిని ద్రోహిని గడు
గపటిని గఠినుఁడను బాప ♦ కర్ముఁడ నను నీ

కృపనేలుకొనవె భవదీ
యపదంబులఁ బడితి వేంకటాచలరమణా॥

౨౧ చేసితిబహు దుష్కృతములు
జేసితినింద్యములు దప్పు జేసితి నిఁక నీ
దాసుఁడను బ్రోవవే దర
హాసాంచిత వదన వేంకటాచలరమణా॥

౨౨ ఇట్టి దురితాత్ము నను జే
పట్టనెపట్టితివి శ్రీధవా విడువకు మీ
పట్టు దయాపాత్రము నా
యట్టిది దొరక దిఁక వేంకటాచలరమణా॥

౨౩ పట్టితి మీచరణంబులు
గట్టితిఁ గాలునికి బొమ్మ కల్మషములఁ బో
దొట్టితి బ్రహ్మాదులు న
న్నట్టిట్టన లేరు వేంకటాచలరమణా॥

౨౪ నానోముఫలమొ భవదీ
యానుగ్రహమహిమొ యిట్టి యజ్ఞునకి సదా
మానసమున మీచరణ
ధ్యానము నెలకొనియె వేంకటాచలరమణా॥

౨౫ అన్నిటికి భారకుఁడ వీ
వున్నాఁడవటంచు నిర్భయుఁడ నైతిని మా
యన్నా యెటుబ్రోతువొ నీ
కన్నను దిక్కెవరు వేంకటాచలరమణా॥

౨౬ శమదమము లెఱుఁగ నీ పద
కమల ధ్యానంబె రక్ష♦కంబనుచును ని
త్యముఁ దలఁచుచుందు నాభా
గ్యము నీచిత్త మిఁక వేంక♦టాచలరమణా॥

౨౭ పరధనముపై విరక్తియు
పరభామలయందు మాతృ♦భావంబును సు
స్థిరమొందఁ జేయవే శ్రీ
హరి సద్గురురూప వేంక♦టాచలరమణా॥

౨౮ నీపాదభక్తి దుస్తర
పాపౌఘవిరక్తి భాగ♦వత సత్కాల
క్షేపానురక్తి పరమ ద
యాపర! నా కీవె వేంక♦టాచలరమణా॥

౨౯ ముప్పున స్పృహ యెటులుండునొ
యొప్పుగ నీస్మరణ గలుగు♦నో కలుగదొ మా
యప్పా! నిన్ను భజించెద
నప్పటికయి యిపుడె వేంక♦టాచలరమణా॥

3౦ తల్లివి దండ్రివి గురుఁడవు
నెల్ల సుహృద్బంధు వితతి ♦ నీవే యని రం
జిల్లితిని దత్తదుచితమ
హాల్లాభము లీవె వేంక♦టాచలరమణా॥

3౧ నేరము లెన్న నపారము
క్రూరుఁడ జడమతిని మిగులఁ ♦ గుటిలాత్ముఁడ న

న్నే రీతిఁ బ్రోచెదవు దే
వా రక్షకుఁడవుగ వేంక ♦ టాచలరమణా॥

3౨ దీనుఁడ నిరుపాధికుఁడ ద
యానిధి మీకన్న శరణ ♦ మన్య మెఱుఁగనే
మైనసరే మీచరణము
లాన మిము న్వీడువ వేంక ♦ టాచలరమణా॥

33 మును శరణాగతులను గా
చిన కరుణాకరుఁడటంచుఁ ♦ జెప్పఁగ విబుధుల్
విని మొరువేడిన ఫలమే
మని మిముఁ జేరితిని వేంక ♦ టాచలరమణా॥

3౪ పాతకులను బ్రోచుటె ప్ర
ఖ్యాతిసుమీ దేవ పతితుఁ ♦ డని యెంచక ని
ర్హేతుక కృప నన్నేలు ద
యాతత్పరహృదయ వేంక ♦ టాచలరమణా॥

3౫ ఎన్నివిధంబుల వేడినఁ
గన్నెత్తియుఁ జూడ వింత ♦ కఠినమునకు నీ
కన్నకడుపెట్టులోర్చెనో
యన్నా మాయన్న వేంక ♦ టాచలరమణా॥

3౬ ఇమ్మహి సుతపాలన భర
మెమ్మెయిఁ దల్లివలె నుండు ♦ నే తండ్రికి నే
మి మ్మనరా దల మేల్మం
గమ్మనె యనవలెను వేంక ♦ టాచలరమణా॥

౩౮ కావింతు యుష్మదభినుతి
నావల్లను నగుకొలంది ♦ నలినజుఁడును దా
నావిధమెగాక నీ మహి
మావధి గనఁ గలఁడె వేంక♦టాచలరమణా॥

౩౯ నీ పాదాశ్రితుఁడను మ
ద్వ్యాపారానీకముల జ♦యం బొసఁగవె నీ
ప్రాపకము నమ్మియుంటి ద
యాపారావార వేంక♦టాచలరమణా॥

౩౯ ని న్నిఁక విడువ సుమీ స
త్పన్నగ రాడ్తల్ప పెన్ని♦ధానము వలె మా
కెన్నియొ జన్మములకు మా
యన్నా దొరికితివి వేంక♦టాచలరమణా॥

౪౦ ఆడెద నినుబాడెద కొని
యాడెద మాశోడు నీడ ♦ నై మమ్ములఁ గా
పాడుచు నుండవె సిరితో
నాడుచు మాయింట వేంక♦టాచలరమణా॥

౪౧ ఓకరుణాంబుధి యింత ప
రాకైన మ ఱెవ్వరయ్య ♦ రక్షకులు రిపుల్
పైకొని రే నోర్వను రా
వా కావవ వేగ వేంక♦టాచలరమణా॥

౪౨ నీపదములపైఁ బడితి ద
యాపాంగా ప్రోవరావె ♦ యచ్యుత ననునీ

వీపట్ల నుపేక్షింపక
యాపన్నశరణ్యా వేంకటాచలరమణా॥

౪౩ ఏగతిఁ బ్రోచెదవో నీ
వే గతియని నమ్మియుంటి నీమఱ్ఱిహిచా
రాగతభయ ముడుపవె సక
లాగమసంవేద్య వేంకటాచలరమణా॥

౪౪ ఏపుణ్య వశముచేతను
నీపాదస్మరణ మబ్బె నీయభిమానం
బీపట్లనాకు జూపవె
యాపన్నశరణ్యా వేంకటాచలరమణా॥

౪౫ స్వామీ దుస్స్వప్నభయం
బేమియుఁ జెందింప కభయ మీవే మేఘ
శ్యామా యుష్మన్నామ మ
హామంత్రము దలఁతు వేంకటాచలరమణా॥

౪౬ శ్రీమన్నారాయణ నీ
నామామృతమయరసాయనంబున భవభీ
మామయము మాన్పవే దీ
నామరకల్పకమ వేంకటాచలరమణా॥

౪౭ ఓశరణాగతరక్షక
యోశేషాచలవిహార యోభవహార నీ
వే శరణ మభయ మీవె ద
యాశరధీ రావె వేంకటాచలరమణా॥

౪౮ సంకటహారణుఁడ వను బిరు
దాంకితుఁడవు బ్రోవుమా ని♦జాశ్రితవితతిన్
సంకటములఁ బడనీక ని
రంకుశ వాత్సల్య! వేంక♦టాచలరమణా॥

౪౯ తనయుని యపరాధము లే
యనువున లోఁగొనునో జనకుఁ♦ డటు దాసుని దో
షనికాయము లెన్నక నీ
వనఘా ప్రోవఁగదె వేంక♦టాచలరమణా॥

౫౦ ఇభరాజు డస్సి మొఱలిడ
రభసగతిం జక్రమంపి ♦ రక్షించితివా
ర్తభయాపహరణ నాకీ
వభయం బీఁగదవె వేంక♦టాచలరమణా॥

౫౧ శరణన్నంతనె కాకా
సురుని విభీషణుని ద్రుపద♦సుత నేలితి వో
హరి నన్ను గావవే భయ
హరణ కృపాభరణ వేంక♦టాచలరమణా॥

౫౨ శ్రీయున్ భూమియుఁ గొలువఁగ
నా యెడ లుడుపగఁ బ్రసన్న ♦ మైతి వటుల నా
కీమెడఁ గరుణఁ బ్రసన్నుఁడ
వై యభయం బీవె వేంక♦టాచలరమణా॥

౫౩ శ్రమఁ బాపి నేఁడు ప్రత్య
క్షముగా బ్రతికించితివి ల♦సద్ఘనకారు

న్యమయాత్మక నీవే స
త్యము మాదైవమవు వేంక ♦ టాచలరమణా॥

౧౪ క్రూరగ్రహాగతి పీడలు
జేరునె హృదయమున మిమ్ము ♦ జేరినఁ దిమిరం
బా రవిని జేరునే మణి
హారాద్యాభరణ వేంక ♦ టాచల రమణా॥

౧౫ జలజధ్వజకల్పక చి
హ్నలచే శోభిల్లు యుష్మ ♦ దంఘ్రిద్వయ మా
దల జేర్చు భాగ్య మెన్నం
డలవడఁ జేసెదవు వేంక ♦ టాచల రమణా॥

౧౬ శరణాగతలోక సము
ద్ధరణము లంట యాశ్రయించె ♦ దను జూపవె నీ
చరణము లస్మద్ఘనభా
గ్యరమాభరణములు వేంక ♦ టాచల రమణా॥

౧౭ గతినీవేయని శరణా
గతినొందితి శనికుజాది ♦ కగ్రహచారా
గత భయముఁబాపవే శ్రీ
యతిపతినుతచరణ వేంక ♦ టాచలరమణా॥

౧౮ పాపాత్ముండ నాపాపము
లీ పట్ల సహించి కావ ♦ వే మ్రొక్కెతి భ
క్తాపాయభంగ పరమద
యాపాంగ శుభాంగ వేంక ♦ టాచలరమణా॥

గీ॥ పరిభవమున కోర్వక నీ
చరణంబుల మరుగుజొచ్చి ♦ శరణంటిని స
త్కా ంణ నను గావవే శ్రీ
హరి లక్ష్మీనృహరి వేంక ♦ టాచలరమణా॥

౬౦ సకలాభీష్టంబులు తా
వక నిర్హేతుకకృపాప్ర♦భావంబునఁ బా
యక నిల్చునే రమానా
యక యభయం బీవె వేంక ♦ టాచలరమణా॥

౬౧ నా కీగతి గల్పించిన
నీకన్నను శరణమెఱుఁగ ♦ నీవేగతి నా
వ్యాకులము మాన్పవే కరు
ణైకాంతఃకరణ వేంక ♦ టాచలరమణా॥

౬౨ ఈదుఃఖం బెటు పోవును
నీదయ నాకెపుడుగల్గు ♦ నీవిప్పుడు న
న్నాదుకొని ప్రోవవే ప్ర
హ్లాదావననిపుణ వేంక ♦ టాచలరమణా॥

౬౩ స్వామీ యపరాధిని ది
క్కేమియు నిపు డెఱుఁగ నభయ ♦ మీవే రావే
శ్రీమన్నారాయణ దీ
నామోఘశరణ్య వేంక ♦ టాచలరమణా॥

౬౪ నీదయరాదాయెను నా
కేదీ దిక్కికను శ్రీహ♦రీ మొఱవినవే

నాదిక్కు జూడవే సన
కాది మునిధ్యేయ వేంక ♦ టాచలరమణా॥

౬౫ ఇతర ప్రాపక మెఱుఁగక
సతతము నీపాదపద్మ ♦ సంస్మరణం బీ
గతిఁ జేయుచుంటి వాత్స
ల్యత నభయం బీవె వేంక ♦ టాచలరమణా॥

౬౬ నీసంకల్ప మెఱుంగను
దాసుఁడ నన్నేమిసేయఁ ♦ దలఁచితివో నేఁ
జేసిన తప్పు క్షమింపవె
వ్యాసార్చితచరణ వేంక ♦ టాచలరమణా॥

౬౭ వేయు మొఱల్ వెట్టిన నో
హోయన విదియేమి పాప♦మో ద్రౌపది కృ
ష్ణాయన్నమాత్ర నభయం
బాయను కొసఁగితివి వేంక ♦ టాచలరమణా॥

౬౮ అన్న విడనాడి నిను శర
ణన్న విభీషణుని కభయ ♦ మపు డిచ్చితి నా
పన్నుడను శరణుజొచ్చితి
నన్నా మొఱవినవె వేంక ♦ టాచలరమణా॥

౬౯ ఒకరి నన నేమిటికి నా
కిఁక నీవె శరణ్యుఁడవు శు ♦ భేక్షణముల మా
మక కార్యసఫల మొసఁగవె
యకలంకచరిత్ర వేంక ♦ టాచలరమణా॥

౨౦ నీవేదిక్కని నమ్మితి
నీవాడ ననన్యరక్ష♦ణీయుఁడ నను స
ద్భావమున బ్రోవవే సక
లావనస్థలయందు వేంక♦టాచలరమణా॥

౨౧ పాతకుని నన్ను నీ ని
ర్హేతుకకరుణాకటాక్ష♦దృష్టిని సుగుణో
పేతునిగఁ జేయవే హరి
ఆతతదనుజారి వేంక♦టాచలరమణా॥

౨౨ నేనధికపాపకర్ముఁడ
నైనను బాధములఁబడితి♦ నని యైనను స
న్మానింప వకట భుజగశ
యానా యుదితగుణ వేంక♦టాచలరమణా॥

౨౩ పింగళసంవత్సరమున
ఫాల్గుణోత్తరమహోత్స♦వంబందలి శ్రీ
రంగేశుసేవ నీదు ద
యంగలిగెను మాకు వేంక♦టాచలరమణా॥

౨౪ కరుణాసాగరు నస్మ
ద్గురు నుభయవిభూతినాయ♦కుని భూతపురీ
శ్వరుని యతిపతిని గంటిమి
హరి నీదయ కలిమి వేంక♦టాచలరమణా॥

౨౫ జలదశ్యాముని వరదుని
విలసత్కాంచీపురీశుఁ♦ జేరిం దేవీ

లలనాప్రియు సేవింపఁగ
నలవడె నీకృపను వేంక♦టాచలరమణా॥

౨౬ భవరోగవైద్యుఁ గమలో
ద్భవజనకుని వీరరాఘ♦వస్వామిని శ్రీ
ధవునిఁ సేవించితి మ
ద్వ్యవసాయంబునను వేంక♦టాచలరమణా॥

౨౭ ఓయాపద్బాంధవ రా
వే యభయం బీవే కావ♦వే శ్రీమన్నా
రాయణ యార్తత్రాణప
రాయణ మాతండ్రి వేంక♦టాచలరమణా॥

౨౮ చిన్నప్పటినుండియు న
న్నెన్నోవిధములను నిర్వ♦హించితివి మహా
పన్నుఁడను గావవే యిపు
డన్నా దిక్కెఱుఁగ వేంక♦టాచలరమణా।

౨౯ వెనుకటి జన్మంబులఁ జే
సిన కర్మము లనుభవింపఁ ♦ జేసితి వీఁక నై
నను నీపదం బొసంగవె
యనుపమవాత్సల్య వేంక♦టాచలరమణా॥

౩౦ సంసారబద్ధుఁడను బర
హింసాసక్తుండ భవద♦హేతుకకరుణా
సంసిద్ధి నొసఁగవే గరు
డాంసాంచితచరణ వేంక♦టాచలరమణా॥

౮౧ కాయంబు నిత్యమని కడు
హేయములే కోరుచుంటి ♦ హిత మెఱుఁగఁ బర
ప్రాయుఁడ నో శ్రీమన్నా
రాయణ విడువకుమి వేంక♦టాచలరమణా॥

౮౨ కలవారలు పోసీ నిం
దలురానీ పరిభవాస్ప♦దం బిటుగానీ
కలనైన విడువ నిన్నిఁక
నలఘుదయాపూర్ణ వేంక♦టాచలరమణా॥

౮౩ ఏమోయని యెంచకుమీ
నామాట నిజంబు నిన్నె♦నమ్మితి నిఁక నీ
వే మైనఁ జేయు మమితద
యామయ నిన్విడువ వేంక♦టాచలరమణా॥

౮౪ రాధాకృష్ణున కిపుడీ
బాధనివారింప వే భ♦వత్పాదము లా
రాధింతు సంతతము సక
లాధారాధేయ వేంక♦టాచలరమణా॥

౮౫ గర్భమునఁ బరీక్షిత్తుని
నిర్భరముగఁ బ్రోచి తపుడు ♦ నిరుపమకృప
నిర్భయుని జేయవే యీ
యర్భకు నిత్తఱిని వేంక♦టాచలరమణా॥

౮౬ ఓయలమేల్మంగాపతి
నాయర్భకు ప్రాణరక్ష♦ణము సేయవె రా

వే యుభయమీవె యార్తప
రాయణ మాయయ్య వేంకటాచలరమణా॥

౮౭ శ్రీరమణీవల్లభ రా
వే రక్షక మెఱుఁగఁ గావవే మొఱవినవే
మా రాధాకృష్ణున కిపు
డారోగ్యం బీవె వేంకటాచలరమణా॥

౮౮ నమ్మినవారలఁ జెఱిచిన
నెమ్మహి నీకీర్తి నిల్చునే దృఢముగ నా
యమ్మలిక ముడుపవే విన
యమ్మున మ్రొక్కెదను వేంకటాచలరమణా॥

౮౯ అయ్యయ్యో నా మొఱవినవే
నెయ్యెడ కేగుదును శరణ మెవ్వరు నీసా
హాయ్యము జూపవె కడుభయ
మయ్యెడు నాకిపుడు వేంకటాచలరమణా॥

౯౦ ఈపుట్టువునకు నీవే
ప్రాపకమని నమ్మితిని బరాభవ మిటు నీ
వీపట్ల సేయఁదగునె ద
యాపారావార వేంకటాచలరమణా॥

౯౧ ఓలక్ష్మీవల్లభ నను
బాలను ముంచెదవొ నీట నడి ముంచెదవో నీ
పాలఁబడినాఁడ శుభగే
ఖాలంకృతచరణ వేంకటాచలరమణా॥

౨ ఇహపరము లిత్తువని నిను
బహుగా నమ్మితిని బతిత♦పావన నాకీ
గ్రహచారపీడ లుడుపవె
యహిరాజశయాన వేంక♦టాచలరమణా॥

3 ఈలోకంబున హేయము
లీలాగున నమ్మి నిన్ను ♦ నెఱుఁగక మాయా
లోలత జరింపుచుంటి ద
యాళూ! నీవెగతి వేంక♦టాచలరమణా॥

౪ నీదేభారం బిఁక నీ
వేదారిని దీసె దది య♦భీష్టం బని నే
నాదారి నడచెదను విప
దాదులఁ గడచెదను వేంక ♦ టాచలరమణా॥

౫ ఇటువంటి యాపదలు భువి
నెటువంటి దురాత్ములకు ♦ నేనియు నిఁక సం
ఘటియింపఁ బోకుమీ నీ
కటువంటివి తగవు వేంక ♦ టాచలరమణా॥

౬ దాసునితప్పు నమస్కృతి
తో సరియన్నట్లు భక్తి♦తో మ్రొక్కితి నీ
దాసుఁడను గావవే గరు
డాసన ఫణిశయన వేంక ♦ టాచలరమణా॥

౭ చేపట్టినవాఁడవు న
న్నీపట్టున విడువ న్యాయ♦మే స్థిరకరుణో

దీపకుఁడవు సర్వార్థ
వ్యాపకుఁడవు నీవు వేంక • టాచల రమణా॥

౯౮ ధారకుఁడ వీవు గలవని
ధీరత భూవసతిఁగోరి • తిని సర్వము జిం
జేరు నొసంగవె పొందు మ
హారాట్సుతపక్ష వేంక • టాచలరమణా॥

౯౯ దిక్కొఱుఁగ నిట్టియెడ నీ
వెక్కడ నున్నావు శ్రీహ • రీ మొఱవినవే
గ్రక్కున నిటురావే నా
యక్కఱ దీర్పఁగదె వేంక • టాచలరమణా॥

౧౦౦ నీవే మాదైవంబవు
నీవే మాతోడునీడ • నీవేగతి యం
చీవిధి వేడెద నో కరు
ణావేశోదార వేంక • టాచలరమణా॥

౧౦౧ విహితజను లెగ్గు దలచిరి
యహితులు పగబూని రో ద • యానిధి నాకీ
గ్రహచారపీడ లుడుపవె
యహిరాజశయాన వేంక • టాచలరమణా॥

౧౦౨ వక్రగతి రిపులు మత్క్షే
త్రాక్రమణము జేయఁదలఁచి • రవి మత్స్వాధీ
నక్రియకుఁ జేర్పవే పా
దాక్రమితాజాండ వేంక • టాచలరమణా॥

౧౦౩ నీపతితపావనత్వము
నీపదభక్తునికిఁ జూప♦నిది యెందుకు నా
పాపౌఘముల క్షమింపవె
యాపన్నశరణ్య వేంక♦టాచలరమణా॥

౧౦౪ వరదుఁడవై నన్ని దు
స్తరసంసారార్ణవంబు ♦ దాటింపవె నీ
చరణముల మరుగు జొచ్చితి
నరిషడ్వర్గహర వేంక♦టాచలరమణా॥

౧౦౫ ఈయెడఁ బాలముల కుదకో
పాయం బొనఁ గూర్పవే వి♦పన్నుత గుతగో
పాయంబు నెఱుఁగఁ బరమక్ష్మా
పాయత్తహృదబ్జ వేంక♦టాచలరమణా॥

౧౦౬ ఆయువున సఖువ దిదివఱ
కాయెను నీకరుణ గలుగ ♦ దాయెను మోక్ష
పాయమున కైన నీక దీ
ర్ఘాయుష్యం బీవె! వేంక♦టాచలరమణా॥

౧౦౭ వేయువిధంబుల వేడిన
నాయలమేల్మంగతల్లి ♦ కైనను దయరా
దాయె నిది తెలుపఁదగిన స
హాయులు నాకెవరు వేంక♦టాచలరమణా॥

౧౦౮ శ్రీమత్పుప్పాలాన్వయ
సోముఁడు నుత కనకయాఖ్యు • సూనుఁడు
రామున కైహిక మకలం
కాముష్మిక మిడవె వేంక • టాచలరమణా

సంపూర్ణము.